## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna


హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 192 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 10 జులై 2025


## తెలంగాణలో రెండురోజులు వానలు..




# నమీబియా పర్యటనలో మోడీ

**- ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**



**న్యూఢిల్లీ, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ మిగతావి 2లో

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం



**న్యూఢిల్లీ, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త మిగతావి 2లో

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?



- నీటి వాటాలపై మీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,9(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులుబాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. మిగతావి 2లో



# నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా...

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి మిగతావి 2లో

# పాఠశాల్లలో మధ్యాహ్న బోజనానికే కరువు

- విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి
- విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడుపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి మిగతావి 2లో



# గుజరాత్‌లో ఘోర ప్రమాదం

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి..పలువురికి గాయాలు

**అహ్మదాబాద్,9 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల మిగతావి 2లో

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

**- సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!**



**శ్రీశైలం, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైల జలా శయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. మూడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 80,646 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు. జలాశయానికి బుధవారం జూరాల ప్రాజెక్టు విద్యుదోత్పత్తి మిగతావి 2లో



# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

**హైదరాబాద్, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు మిగతావి 2లో

# సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

**- ఏకశిల పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీలో పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**హనుమకొండ,జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు టీవీ రాజు ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 29 చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తునందున దానికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి, జర్నలిస్ట్ ల ఐక్యతను చాటుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధంచాలని డిమాండ్ చేశారు.




బుధవారం రోజున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు టీవీ రాజు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య అన్నారు. ఈ ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, కోశాధికారి ఇసంపల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మరుపట్ల శంకర్, పశ్చిమ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు గిరెడ్డి అనిల్ కార్యదర్శి దామెర వెంకటేష్, కోశాధికారి హుస్సేన్ నాయక్ సంపత్ రెడ్డి, కిరణ్, సుమన్, అంకేశ్వరపు రాజేందర్, ఆర్. అశోక్, ఎండి బస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## నమీబియా పర్యటనలో మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టిన ప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూత పడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసరగడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి.తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా 28,658 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 94,878 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతున్నది. సాయంత్రానికి 1,87,915 క్యూసెక్కుల వరద రిజర్వాయర్ చేరుతున్నట్లు డ్యామ్ అధికారులు పేర్కొన్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు. ప్రస్తుతం 882.40 అడుగుల మేర నీరున్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 201.1205 టీఎంసీల నిల్వ ఉన్నది. కుడి, ఎడమ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. వీటి ద్వారా మరో 67,299 క్యూసెక్కులు సాగర్‌కు వెళ్లున్నది.

## ఎసిబి వలలో మహిళా అధికారి

**- 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## పాఠశాల్లలో మధ్యాహ్న బోజనానికే కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండి పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది.రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డి.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు- పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

(మొదటి పేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్



**హైదరాబాద్, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సీఐడీ అరెస్టు చేసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్-హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ తాళం వేసింది. ఈ ఘటనతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారని నిర్ధారణ అయ్యింది.వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సీఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బీసీసీఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు (F12A బాక్స్) ఇస్తున్నామని.. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుగుతున్నారని ఆరోపించింది. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదం తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.

## నగరంలో మరో డ్రగ్స్ ముటా గుట్టురట్టు

**• మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా**




**హైదరాబాద్,9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణలో రెండురోజులు వానలు..

**హైదరాబాద్, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.



## కోటి మంది మహిళలని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**సంగెం, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం సీఎం రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్యమని సంగెం ఏ పీ ఎం కిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కాట్రపల్లిలో ఇందిరా మహిళ శక్తి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళాజత పలువురిని ఆకట్టుకుంది. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందజేసి వ్యాపార రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణ, సోలార్ ప్లాంటుల నిర్వహణ, మహిళ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధునాతన కుట్టు మిషన్లు అందజేయగ, మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలు రాణిస్తున్న మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెట్టిపల్లి రమేష్, టిఎస్ఎస్ టీమ్ లీడర్ జూపాక శివ, రామంచ భరత్, అంకం రామనాథం, మరముల్ల ఆనందం, హింగే అరవింద్ కుమార్, ఏలబోయిన రాజు, శాలిని, అనిత, హరిత, శ్రీలత, విజయ, సీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయాలి

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్




**మహబూబాబాద్ జిల్లా జులై 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ఫీజు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు బకాయి విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తుందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ ఫీజును, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, జీవన్, శేశు కుమార్, హెూమ్ జి, ఉదయ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాల, పాఠశాల మోటివేషన్ సేషన్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



**హైదరాబాద్ జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** హైదరాబాద్లోని నారాయణ జూనియర్ కాలేజ్ మరియు స్కూల్ విద్యార్థుల కోసం నిర్వహించిన మోటివేషన్ క్లాసుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్య అనేది మన జీవన మార్గాన్ని ప్రభావితం చేసే గొప్ప ఆయుధం పట్టుదల, నిబద్ధత,దృఢ సంకల్పంతో ముందుకెళ్తే ఏ అడ్డంకులు వచ్చినా జయించవచ్చు" అని తెలిపారు. తాను ఒక వ్యవసాయ కుటుంబ నేపథ్యంతో వచ్చి వైద్య విద్యను పూర్తిచేసి ప్రజాసేవలోకి అడుగుపెట్టిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు యువత తమ లక్ష్యాన్ని స్పష్టంగా గుర్తించుకుని దేశ అభివృద్ధికి దోహదపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థి సంఘ నాయకులు,తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో 8 సబ్ స్టేషన్లు మంజూరు

- సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి. విజేందర్ రెడ్డి





**మహబూబాబాద్, జూలై.09 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో 8 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, పనులు ముమ్మరంగా జరుగుతున్నాయాని పి. విజేందర్ రెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు . డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో ఎస్ సి ఎ డి ఎ అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకు సీపీఐ పిలుపు

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై బత్తుల బాబు ధ్వజం




**హుజురాబాద్, సైదాపూర్: జూన్ 9(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని, రాబోయే రోజుల్లో కార్మిక యూనియన్లు లేకుండా చేసి, కా ర్మికులు తమ హక్కులను కోల్పోయేలా చేస్తుం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తక్షణ మే 10 గంటల పని విధానాన్ని విరమించుకొని, కనీస కార్మిక వేతనం రూ. 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, సంఘటి త,అసంఘటిత కార్మికులకు వెంటనే రూ.9,000 పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను విస్మరిస్తున్న బీజేపీ ప్రభు త్వాన్ని దేశంలో గద్దె దించాలని ఆయన ప్రజలకు సూచించారు. దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తుల కు ధారాదత్తం చేస్తూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ లేబర్ కోడ్ల అమలు ద్వారా 13 రకాల కార్మిక చట్టాలకు భంగం కలు గుతుందని, భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మి కులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, అం తర్ రాష్ట్ర కార్మికులకు అన్యాయం జరుగుతుం దని బత్తుల బాబు ఆవేదన వ్యక్తం చేశారు. కంపె నీల చట్టం, మైన్స్ చట్టాలకు కూడా బీజేపీ ప్రభు త్వం విఘాతం కలిగిస్తోందని ఆయన అన్నారు. దేశంలో మత కల్లోలాలను సృష్టి స్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వం గద్దెనెక్కిన విష యాన్ని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా కార్మికులను, ప్రజల ను, మేధావులను ఏకం చేసి ఉద్యమిస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పళ్ళ తిరుపతి, సీపీఐ, సీపీఎం పార్టీల మండల కార్యదర్శులు లంక దాసరి కళ్యాణ్, గుండేటి వాసుదేవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండ ల అధ్యక్షులు రామ్మూర్తి, ఆశా వర్కర్ల సంఘం ప్రెసిడెంట్ శ్యామల, టీజీఎస్ఆర్టీసీ యూనియన్ నాయకులు మొలుగూరి రాజయ్య, సీపీఐ పార్టీ నాయకులు దొనికెన అనిల్, కొమ్ముల సమ్మ య్య, నలువాల రవి, ఏఐటీయూసీ. నాయకు లు,సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ



**హసన్ పర్తి : జూలై 09(పి సి డబ్ల్యూ న్యూస్):** హసన్ పర్తి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తున్నదని సీఐటీయూ హసన్ పర్తి మండల కార్యదర్శి పుల్ల అశోక్ అన్నారు. బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పుల్ల అశోక్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కు వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద సుచందర్ మాట్లాడుతూ 2019 లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్ కోడ్లు తీసుకు వచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి వేలు సుమన్ ఏఐఏడబ్ల్యూయు జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, డివైఎఫ్ఐ నాయకులు నాంపల్లి మౌనిక, సిఐటియు నాయకులు ఉడత శ్రీవాణి, జనగాం శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్, బొమ్మగాని వనజ, ఎండి అనిఫా, ఎండి అసిమా, సుధాకర్, పద్మ,రమేష్, రవిలు పాల్గొన్నారు.

## గంగాధర మండల కారో బర్ల సంఘం అధ్యక్షుని ఎన్నిక



**గంగాధర, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర మండలం లోని కారోబర్లు అందరు కలిసి అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడు మ్యకల కమలాకర్ అధ్యక్షతన కరోబార్ సంఘం అధ్యక్షుడు పోరండ్ల భూపతి, ఉప అధ్యక్షుడు సుంకెపాక హరీష్. వడ్లురీ మహేందర్,ప్రధాన కార్యదర్శి అమెరిశెట్టి సత్యం, కోశాధికారి సమానపెల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి :ఎర్రం శ్రీనివాస్, గడ్డం పర్ష రాములు గౌడ్. కార్యవర్గ సభ్యులు దూలం తిరుపతి, కలిపాక రమేష్, కోలపురం పర్శరములు,జోగు దయాకర్,జుర్రు పర్ష రాములు సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**గంగాధర జూన్ 9(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం గ్రామంలో బ్యాగులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ. నల్ల సందీప్ రెడ్డి. మరియు నల్ల కిషోర్ రెడ్డి. దాతలు అందించిన సహాయంతో పాఠశాలలోని 30మంది విద్యార్థులకు బ్యాగులను తాజా మాజీ సర్పంచ్ చేతుల మీద అందజేసినారు వారిని ప్రోత్సహించడానికి కార్యక్రమాన్ని నిర్వహించామని తాజా మాజీ సర్పంచ్ ఎండి నజీర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు స్వప్న మరియు శైలజ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ దీపక్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలు



**హుజురాబాద్,జూన్ 9(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి సీతక్క జన్మదిన వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. మంత్రి సీతక్క ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబా ద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, బ్లాక్ అధ్యక్షురాలు అలేటి సుశీల, సొల్లు సునీత, మొలుగు రాధ, కల్పన, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రిబ్కా, మోరె తిరుపతి, రాఘవేంద్ర, సాదిక్, మధుకర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర జూలై 9(పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి అని అన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్...





**కరీంనగర్,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):**నగరంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా నిధులు 15 లక్షలు కేటాయించామని గత ప్రభుత్వంలో పనులు మొదలు పెట్టినప్పటికీ అసంపూర్తిగా ఉండడం జరిగిందని జగ్జీవన్ రామ్ కమిటి సభ్యుల కోరిక మేరకు టెండర్ ప్రక్రియ జరిపి పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కుమ్మరి శంకరయ్య,వెన్న రాజామల్లయ్య, గొర్రె రాజయ్య, దండు అంజయ్య, బండారి వేణు గోపాల్, సంపతీ అశోక్, గాజుల రాజ్ కోటి, వడ్లురి లక్ష్మణ్, కాంపెల్లి కీర్తి కుమార్,దీకొండ షేకర్, కల్వలా రాంచంద్రం, జీడీ రమేష్,గాలి అనిల్ కుమార్,మొహమ్మద్ మీరజ్, మసుమ్ ఖాన్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, దండు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన పాత్రికేయులు



**కురవి జూలై09(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఈ నెల 5, 6వ తేదీలో జరిగిన సీపీఐ జిల్లా మహాసభలో భాగంగా జిల్లా నూతన కమిటీ ఎన్నికలో మూడవ సారి సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్. నల్లు సుధాకర్ రెడ్డిని బుధవారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో కురవి పాత్రికేయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి. హెచ్. శ్రీనివాస్, జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహాదేవ్, జిల్లా కమిటీ కౌన్సిల్ సభ్యులు పూర్ణ చందర్ రావు, పాత్రికేయులు వెంకన్న, గణేష్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ప్రజాపాలన ఉంటే ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం కాకుండా ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా "ఆర్టీసీ" బస్సులను ఏర్పాటు చేయాలి





**వీణవంక,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):** వీణవంక మండల తహాశీల్దార్ రజితకి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేతలేనియెడల విద్యార్థుల భవిష్యత్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో,మండలాల్లో ధర్నాలు, రాస్తా రోకోలు,నిరహార దీక్షలు చేపడతాం.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 90% విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నవారు. కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక మరియు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూల్స్ కు తీసుకెళ్లాలి. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుంది. చదువుపై మరింత శ్రద్ధ పెడతారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి కొంత మేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది.. తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ లకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వీణవంక మండల కమిటీ సభ్యులు బి.వీరస్వామి బీసీ. గణేష్ రజక,తిరుపతి గౌడ్,గడ్డి శ్రీనివాస్ యాదవ్.సాయి కుమార్ బీసీ.మహంకాళి రమేష్,గాజుల,కుమార్, పృధ్వీరాజ్,సదానందం, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన శస్త్ర పబ్లిక్ స్కూల్





**హుజురాబాద్,జూన్ 9(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ విద్యానగర్‌లోని శస్త్ర పబ్లిక్ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలను నిర్వహించింది.ఆషాఢ మాసంలో ప్రకృతిని పరమాత్మగా భావించి, అమ్మవారికి కృతజ్ఞతగా నైవేద్యాలు సమర్పించే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగం. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ, శస్త్ర పబ్లిక్ పాఠశాల ఆవరణను రంగవల్లులు, పూలతో సుందరంగా అలంకరించారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద బోనం కుండలను అందంగా అలంకరించి పాఠశాలకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు పిల్లల్లో ఆధ్యాత్మిక చింతనను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా కొలిచి, బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక ఉన్న శాస్త్రీ య దృక్పథాన్ని కూడా ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యా లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల కాలనీలో బావికి రక్షణ కవచం: కమిషనర్‌కు వినతి



**హుజురాబాద్,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని 23వ వార్డు, బేడ బుడగ జంగాల కాలనీలో స్థానిక ప్రజలు ఎదు ర్కొంటున్న తాగునీటి సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ప్రజల దాహార్తిని తీర్చే ప్రధాన మంచినీటి బావి భూమికి ఆనుకుని ఉండటంతో కుక్కలు, పందులు అందులో పడి మృతి చెందుతున్నాయని, తద్వారా నీరు కలుషి తమై ప్రజారోగ్యానికి హాని కలుగుతుందని స్థాని కులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రానికి తక్షణమే స్పందిం చిన కమిషనర్, బావి చుట్టూ జాలి (ఫెన్సింగ్) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ హామీతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణుతో పాటు భూతం అంజి, తూర్పాటి రామ చంద్రం, పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, తాగునీటి వనరుల రక్షణకు చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ సమస్య పరిష్కారంతో కాలనీ వాసులు పరిశుభ్రమైన తాగునీటిని పొంద గలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ చర్యలు వర్షాకాలంలో బావిలోకి చెత్తాచెదా రం కొట్టుకు రాకుండా మరియు జంతువులు పడిపోకుండా నివారిస్తాయి, తద్వారా నీటి నాణ్యత మెరుగుపడుతుంది. కాలనీ ప్రజల తరఫున ఈ సమస్యను తీర్చడానికి ముందుకు వచ్చినందుకు బేడ బుడగ జంగం జన సంఘం నాయకులు కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

# కార్మిక చట్టాల రద్దు కోరుతూ కనీస వేతనం, పింఛను కోసం, హుజూరాబాద్‌లో కార్మికుల మహా ప్రదర్శన




**హుజూరాబాద్,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికులకు వ్యతిరేకమైన విధానాలకు నిరసనగా సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో హుజూరాబాద్ పట్టణంలో బుధవారం కార్మికుల భారీ ప్రదర్శన జరిగింది. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పురపాలక కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ ప్రదర్శనలో నాలుగు కార్మిక స్మృతులను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు నిర్ణయించాలని, మరియు అన్ని రకాల కార్మికులకు కనీస పింఛను 10,000 రూపాయలు ఇవ్వాలని కార్మికులు ప్రధానంగా కోరారు.అంబేద్కర్ కూడలి వద్ద కార్మికులను ఉద్దేశించి సి.ఐ.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక చట్టాల సవరణలు కార్మికులను బానిసలుగా మార్చేందుకు ఉద్దేశించినవని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్రం, కొత్తగా కార్మికులకు ఉపయోగపడే చట్టాలు తీసుకురాకపోగా, గతంలో ఉన్న చట్టాలను పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు, పెద్ద వ్యాపార వర్గాలకు అనుకూలంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.గతంలో రైతులకు వ్యతిరేకమైన నల్ల చట్టాలను తీసుకొచ్చిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు కార్మికులకు నష్టం కలిగించే విధంగా చట్టాలు సవరణ చేస్తుందని ఆయన అన్నారు. కనీస వేతనాలు, పని భద్రత, సామాజిక భద్రత లేక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే, కార్మికులపై భారం మోపుతూ ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచడం ఎవరి ప్రయోజనం కోసమని శంకర్ ప్రశ్నించారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఆర్థిక అసమానతలు తీవ్రమవుతున్నాయని, కొద్దిమంది చేతుల్లోనే ఆర్థిక సంపద కేంద్రీకృతమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశ పురోగతికి తోడ్పడదని, ధనికుడు మరింత ధనవంతునిగా, పేదవాడు మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నాడని తెలిపారు. ఇప్పటికైనా కార్మికులకు, ప్రజలకు ఉపయోగపడే విధానాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటం ఒక్కరోజు సమ్మెతో ఆగిపోదని, ప్రజలను ఏకం చేసి అన్ని కార్మిక సంఘాలతో కలుపుకొని నిరంతర పోరాటంగా మారుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు కదిరే రమేష్, పింఛనుదారుల సంఘం చందుపట్ల జనార్ధన్, జె. శేఖర్, హరికిషన్, మండల సమన్వయకర్త ఎండి అజ్జు, సి.ఐ.టి.యు అనుబంధ సంఘాల నాయ కులు తాడూరి లత, పుష్పలత, కోపం కట చంద్రయ్య, బోరగల రాజు, రామగిరి సులోచన, కొము రయ్య, రాచపల్లి సరోజన, శంకర్, నరసయ్య, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ సిఎస్ఎం విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ కక్కెర్ల శివ కుమార్‌కి డాక్టరేట్



**హసన్ పర్తి : జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ఎ ఐ ఎం ఎల్ విభాగంలో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ సిఎస్ ఎం) అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కక్కెర్ల శివకుమార్ హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పీహెచ్‌డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ ప్రకటించారు. బుధవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కె. శివ కుమార్ తన పిహెచ్‌డి థీసిస్‌ను " ఫండస్ ఇమేజ్ సెగ్మెంటేషన్ అండ్ క్లాసిఫికేషన్ ఫర్ డయాగ్నోసిస్ అఫ్ డయాబెటిక్ రెటినోపతి యూజింగ్ డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్" అనే అత్యాధునిక సాంకేతిక అంశం పై సమర్పించారని చెప్పారు. హైదరాబాద్ లోని ఎంవిఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లోని సిఎస్‌ఇ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి. సంధ్య పర్య వేక్షణలో ఆయన తన పరిశోధనని విజయ వంతంగా పూర్తి చేశారు అని తెలిపారు.కె. శివకుమార్ రెటీనా ఫండస్ చిత్రాలను ఉపయోగించి డయాబెటిక్ రెటినోపతి (డి ఆర్) యొక్క విభజన మరియు వర్గీకరణ కోసం సమగ్రమైన లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేశారు. అతని పరిశోధన డి ఆర్ – ప్రభావిత ప్రాంతాలను ఖచ్చితంగా గుర్తించడం, వర్గీకరించడం, పరిమాణం, ఆకారం మరియు రూపంలో డిసీజ్ వైవిధ్యానికి సంబంధించిన సవాళ్లను పరిష్కరించడం పై దృష్టి పెడుతుంది ఈ ప్రతిపాదిత పద్ధతి కఠినమైన మరియు మృదువైన ఎక్సుడేట్‌లు మరియు రక్తస్రావం వంటి అసాధారణతలను గుర్తించడాన్ని ప్రదర్శించింది. అంతే కాకుండా బలమైన విభజన మరియు వర్గీకరణ పద్ధతులను సమగ్ర పరచడం ద్వారా, అతని పని ప్రారంభ మరియు నమ్మదగిన ప్రస్తుత పరిశోధన రంగంలో డి ఆర్ నిర్ధారణకు గణ నీయంగా దోహదపడుతుంది. ఇది ప్రభావ వంతమైన అక్యురేట్ క్లినికల్ నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇస్తుంది. అతను ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో మూడు సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారు" అని ప్రిన్సిపల్ సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రస్తుత పరిశోధన రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీప్ లెర్నింగ్ పరిశోధనలు చేసినందుకు కె. శివకుమార్ నీ శుభాకాక్షలతో అభినందించారు.ఈ కార్య క్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్, కె వేణు మాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్, పి. రమేష్ రెడ్డి, ప్రొఫెసర్ సిఎస్ ఎం విభాగాధిపతి, సూర నర్సింహా రెడ్డి, అందరూ డీన్లు, వివిధ విభాగాల విభాగాధి పతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, ఉస్మానియా యూనివర్శిటీ ద్వారా పిహెచ్‌డి నీ పొందడం పట్ల శివ కుమార్ ను అభినందించి శు భాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# భద్రాచలం ఈవోపై దాడిని ఖండించిన విశ్వబ్రాహ్మణ సంఘం

**ఖమ్మం, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భద్రాచలం రామయ్య టెంపుల్ ఈవో లాలకోట రమాదేవి పై జరిగిన దాడి ఏ హేయమైన చర్యని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంగళం శ్రీనివాసరావు, ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఖమ్మం నగర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం రామయ్య టెంపుల్ లో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ చెందినటువంటి ఈవో లాలకోట రమాదేవి భద్రాద్రి రామయ్య భూములను కబ్జాలు జరిగితే పరిశీలించడానికి వెళ్లిన ఆమెపై ఆంధ్రప్రదేశ్ బోర్డర్ లో ఉన్నటువంటి వ్యక్తులు కబ్జాదారులు దాడి చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ దాడిని ఖండిస్తూ మరొకసారి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరైతే దాడి చేశారో వారిపై చట్టరీత్యాకఠినంగా శిక్షించాలని దేవదాయ శాఖ మంత్రినీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంగం ముఖ్య నాయకులు విశ్వనాధుల పాపాచారి, అద్దంకి నాగేశ్వరరావు, దేశరాజు వెంకటేశ్వర్లు, నందిగామ వీర బ్రహ్మాచారి, విజయగిరి సదనందచారి, వెగళం వెంకటేశ్వర్లు, నాగార్జున బ్రహ్మం, చింతూరు వైకుంఠచారి, మండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు...

- కలిసొచ్చే వారిని కలుపుకుంటాం
- సముచిత స్థానం కల్పిస్తాం
- మాజీ ఎంపీపీతోసహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక
- కండువా కప్పిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి..





**తిమ్మాపూర్,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం పర్లపల్లి, మన్నెంపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, ఆ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కరివేద సింగారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కరివేద సుధాకర్ రెడ్డి, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్యతోపాటు పలువురికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, పార్టీ విధానాలు నచ్చి కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చే వారికి కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, పార్టీ విధానాలు నచ్చి కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చే వారిని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కేసీఆర్ నియంత పాలన కొనసాగించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో ప్రజలు పడరాని కష్టాలు పడ్డారని, అందుకే గత ఎన్నికల్లో నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టంగట్టారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వానికి భిన్నంగా ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతున్నదని ఆయన చెప్పారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, పార్టీ విధానాలు నచ్చి చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారికి సైతం సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కరివేద సింగారెడ్డి,నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కరివేద సుధాకర్ రెడ్డి, మేడి అంజయ్య,రజక సంఘం మాజీ అధ్యక్షుడు గూడెపు మొండయ్య, మాల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రమేశ్, ఆ పార్టీ నాయకులు పి.బసవయ్య, గూడెపు శంకర్, ఏలేటి రవి, కనుకయ్య, కాసర్ల రాజు, ఎండీ ఖలీల్, కీసర రాజు, నూనె యాదగిరి, కమటం సంతోష్. ప్యాద వేణు యాదవ్, రావుల శ్రీనివాస్ గౌడ్, గుంటి రాజశేఖర్, సిర్ర సంపత్,కొలిపాక నల్లగొండ, పార్నంది శివశంకర్, గంగిపల్లి లక్ష్మణ్, గట్టుగారి చిన లక్ష్మయ్య,గట్టుగారి మహేశ్, దుర్గం శ్రీనివాస్, పుట్టల కుమార్, జేజేల కుమార్, గుంటి వినీత్, మహ్మద్ యాకూబ్ పాషా, అలువాల రవి, అహ్మద్ హుస్సేన్, బూడిద మహేందర్, తుమ్మల రమేశ్,వేముల సంపత్, బూడిద రాజ్ కుమార్, గుంటి నవీన్, నాంపెల్లి వేణు, ఇజ్జగిరి అనిల్, పైడిపెల్లి సంజయ్, ఇజ్జగిరి వెంకటేశ్, అసోద మహేశ్, బూడిద నితిన్,నాంపల్లి పర్శరాములు, పోతుగంటి రమేశ తదితరులు ఉన్నారు.కాగా, ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, చెన్నబోయిన రవి, పోలు రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, తమ్మనవేణి రమేశ్, రెడ్డగాని రాజు, బుర్ర అజయ్, తూము శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి..

- వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ ( ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని భారీ రాస్తారోకో..




**కురవి:జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):**బుధవారం రోజునదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొరివి మండల కేంద్రంలోని కేంద్రంలో సిపిఎం, సిపిఐఎంఎల్, సిఐటియూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారం చేసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నల్లపు సుధాకర్, అంగన్వాడీ నాయకురాలు తగరం మంగమ్మ, ఆశా వర్కర్ నాయకురాలు కొప్పెర సుజాత, సిపిఐఎంల్ నాయకులు పాపారావు, గంధసిరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. అనేకమంది కార్మికుల పోరాటాలతో, ప్రాణ త్యాగాలతో 12 గంటల పని విధానాన్ని రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఎన్నో పోరాటలతో విజయం సాధించుకున్నాం.,కానీ ప్రస్తుతం భారతదేశంలో మోడీ అమిత్ షా లు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని జీవో నెంబర్ 282 ప్రకారం అమలు చేస్తూ కార్మికులకు సరైనటువంటి వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. మరియు రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశం లోని రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. మహారాష్ట్రలోని ఇటీవలే మూడు నెలల్లో 736 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఈ డబల్ ఇంజన్ సర్కారులో. రైతులకు కనీస గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఆపరేషన్ కాలర్ అనే పేరుతో అమాయక ప్రజలైనటువంటి ఆదివాసులను చంపుతూ నక్సల్స్ అనే పదాన్నే లేకుండా కనీసం నక్సలైట్లు చర్చలకు రమ్మన్నా కూడా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం. తక్షణమే ఆపరేషన్ కాగార్ ను ఆపి శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. నేడు భారతదేశంలో పరిపాలిస్తున్నది మోడీ ప్రభుత్వం అయితే దానిని నడిపిస్తున్నది అంబానీ, ఆదానిలు దేశంలో సంపద మొత్తం ఇద్దరి చేతుల్లో ఉంటూ భారతదేశంలో ముఖ్య ప్రభుత్వ సంస్థలు రైల్వే, ఎయిర్పోర్ట్, ఎల్. ఐ. సి, సముద్ర12 పోర్టులు, ప్రభుత్వ రంగ కాంట్రాక్టర్లన్నీ బడా ప్రైవేట్ కార్పొరేట్ అంబానీ, ఆదానీలకు అమ్ముతున్న మోడీ సర్కార్. చివరికి మోడీ, అమిత్ షా లు అనుసరిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు భారత దేశ ప్రజలకు మూల్యం చెల్లించక తప్పదు.. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకత్వం తగరం తిరుపతి, గంధసిరి శ్రీనివాస్,మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య గారు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ నాయకులు సామ పాపయ్య, బిక్షపతి, రవి, వీరన్న, అఖిల మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్ మరియు అంగన్వాడి నాయకురాలు దేవమణి స్వరూప, ఝాన్సీ,నాగమణి, విజయ సునీత ఆశ వర్కర్స్ నాయకురాలు నిర్మల,సుజాత, కలమ్మ, సునీత, హేమలత, శ్రీలత, విజయ, అనుష, శాంతి, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమి సేవలో విద్యార్థులు: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహా ర్యాలీ

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్






**హుజురాబాద్,జూలై9(పీసీడబ్ల్యూ న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో నేడు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ, 1949 జూలై 9న ఢిల్లీ విశ్వవిద్యాలయంలో కొద్ది మంది విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పోరాడేందుకు ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేయగా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జాతీయ జెండా కోసం 44 మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణాలు అర్పించారని అజయ్ గుర్తు చేశారు. జాతీయవాదం కోసం, సంఘ విద్రోహ శక్తులకు వ్యతిరేకంగా ఏబీవీపీ కార్యకర్తలు ఎటువంటి త్యాగానికైనా వెనుకాడరని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ 1975లో విధించిన అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా ఏబీవీపీ ఉద్యమించిందని, బంగ్లాదేశ్ నుండి అస్సాం రాష్ట్రంలోకి అక్రమ చొరబాట్లను అడ్డుకోవడానికి "సేవ్ అస్సాం టుడే - సేవ్ ఇండియా టుమారో" నినాదంతో ఉద్యమం చేసిందని ఆయన వివరించారు.కేరళ రాష్ట్రంలో జాతీయవాదులపై దాడులు జరిగినప్పుడు లక్ష మందికి పైగా ఏబీవీపీ కార్యకర్తలు 'చలో కేరళ' పేరుతో ర్యాలీ నిర్వహించి, కేరళలోని జాతీయవాదులకు తాము అండగా ఉన్నామని చాటి చెప్పారని అజయ్ పేర్కొన్నారు. అధికరణ 370 రద్దు వెనుక ఏళ్లుగా ఏబీవీపీ చేసిన ఉద్యమాల ఫలితం ఉందని, నేడు కశ్మీర్ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. విద్యను జాతీయకరణ చేయాలనే ఆనాటి ఏబీవీపీ నినాదం నేడు పార్లమెంటులో చట్టమై నూతన జాతీయ విద్యా విధానంగా అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలు చేసిందని, "నా రక్తం నా తెలంగాణ" పేరుతో ఒకే రోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయించిందని, తెలంగాణ రణభేరి కార్యక్రమాలు నిర్వహించిందని అజయ్ గుర్తు చేశారు. ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో, ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని, బతికి ఉండి పచ్చని తెలంగాణను చూడాలని పిలుపునిచ్చి "నా తెలంగాణకు హరితహారం" పేరుతో ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటించిందని ఆయన వివరించారు.ప్రతినిత్యం విద్యార్థులలో ఉండి, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించే ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమికి సేవ చేయడం విద్యార్థులుగా మనందరి బాధ్యత అని, ఏబీవీపీ ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని, ఈ దేశం కోసం పనిచేసే ఏబీవీపీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శులు వరికోలు రాజు, పెరుగు అభిలాష్, నగర ఉపాధ్యక్షులు ఎనగంటి కిరణ్, బొరుగాల గౌతమ్, బురగాల సిద్ధార్థ, నగర సామాజిక మాధ్యమ సభ్యులు దాట్ల అక్షయ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలి



**హసన్ పర్తి : జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పెద్దలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుగ ఆదేశాల మేరకు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు డా" బండి రజిని కుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలం లోని జయగిరి, పెంబర్తి, గంటూర్ పల్లి గ్రామల బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ఎంపీటీసీ లుగా సర్పంచులుగా గెలిపించాలని ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్, ఇంఛార్జిలు, ఎల్లవుల కుమార్ యాదవ్, విక్టరీ బాబు, చింతల లక్ష్మణ్ యాదవ్, పేసరూ శరత్ రెడ్డి, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, బట్టు రాకేష్ యాదవ్, మేకల భగవాన్ రెడ్డి, ఇతర పెద్దలు పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ, అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, పెంబర్తి గ్రామ అధ్యక్షుడు, కొయ్యడా గోపి, గంటూర్ పల్లి అధ్యక్షుడు జన్నోజు రవీంద్ర చారి ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ ఊట్కూరి సారయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మహేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడికూడ మండల తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాణి



**నడికూడ, జూలై 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల నూతన తహాశీల్దార్ పి రాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన జి రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అయితే 50 రోజుల వ్యవధిలోనే తహాశీల్దార్ బదిలీ కావడంతో మండలంలో చర్చినియంగా మారింది. తహాశీల్దార్ రవీందర్ రెడ్డి స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ రాణి కి రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్‌ను సత్కారం

**- సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి, ఆత్మచైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



**మహబూబాబాద్ జిల్లా కురవి జూలై 09(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలకేంద్రంలో జరిగిన సిపిఐ 3వ జిల్లామహాసభల సందర్భంగా బుధవారం కురవిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్‌ను సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి, ఆత్మచైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ నాయకులు బుడమ వెంకన్న, కలగూర నాగరాజు గణంగా శాలువాతో సత్కరించారు.

## శ్రీ దుర్గా భవాని టెంపుల్‌లో శాకంబరీ ఉత్సవాలు

**గంగాధర జూలై 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్‌లో శాకంబరీ ఉత్సవాలు గణముగా నిర్వహిస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనినగునూరు పరివార సమేతశ్రీ దుర్గా భవానీ టెంపుల్,10-7-25 చివరి రోజు కావడంతో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.



PCW తెలుగు దినపత్రిక
గురువారం 10 జులై 2025

## వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర జూలై 9(పీసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### - 11 మంది అరెస్ట్, నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం



**హుజూరాబాద్,జూలై 9(పిసిడబ్ల్యు న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని సాయి కన్వెన్షన్ అండ్ లాడ్జిలో జరుగుతున్న అక్రమ పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. బుధవారం సాయంత్రం అందిన పక్కా సమాచారంతో హుజూరాబాద్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిలో నిందితుల వద్ద నుండి 18,750/- నగదు, 11 సెల్ ఫోన్లు, మరియు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు హుజూరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ తెలిపారు. పేకాట ఆడేందుకు తమ ప్రాంగణాన్ని అనుమతించిన సాయి కన్వెన్షన్ అండ్ లాడ్జి యజమానిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. **అరెస్ట్ అయిన వారి వివరాలు:** తిప్పబత్తిని చంద్రయ్య, హుజూరాబాద్ మంద కుమారస్వామి, కందుగుల జంగ సంపత్, మల్లారెడ్డిపల్లి తాటికంటి తిరుపతి, నర్సింగాపూర్ మంద సతీష్, కందుగుల ముశం తిరుపతి, రంగాపూర్ పోలంపల్లి శ్రీరామ రెడ్డి, శాలపల్లి కడుగురి సంపత్, హుజూరాబాద్ మహమ్మద్ ఇషాక్, హుజూరాబాద్ ఎడ్డబోయిన చంద్రయ్య, రంగాపూర్ మాదిరెడ్డి చంద్రారెడ్డి, జమ్మికుంట పోలీసులు అక్రమ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తారని, ఇలాంటి సంఘటనలను ఉపేక్షించబోమని ఇన్స్పెక్టర్ కరుణాకర్ పునరుద్ఘాటించారు.

# కార్మికులంతా ఐక్య పోరాటాలతో కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలి









### ● కార్మిక సంఘాల నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్

**తొర్రూర్ ప్రతినిధి,జూలై 9(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె జయప్రదం అయ్యింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగట్టేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలతో కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, టియుసిఐ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటాచారి, ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రు లు డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం నుండి గాంధీ సర్కిల్ ద్వారా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 కోడ్లుగా కుదించారని విమర్శించారు. కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా 4 లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని.. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్యాన్ని తాకట్టు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని కార్మికులందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్యామ్, రామచంద్రు, కిరణ్, శ్రీరాం పుల్లయ్య, కొమ్మనబోయిన యాకయ్య, సాయిమల్లు, దొనక దర్గయ్య, తిమ్మిడి రవి, గూడేల్లి ఎల్లయ్య, మంగళపల్లి మల్లయ్య, మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి దారిపై రాజకీయ వాగ్వాదం...




### ● రసమయి బాలకిషన్‌పై పులిక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రకటన చిత్రం విడుదల



**తిమ్మాపూర్,జూలై9(పీసీడబ్ల్యు న్యూస్):** మానకొండూరు, జూలై 9: గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న దారికి సంబంధించిన వాదం రాజకీయ రంగు పులుముకుంది. నిన్న రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై ప్రకటన చిత్రాలను విడుదల చేసి విమర్శలు చేశారు. దీనికి అభ్యంతరం తెలుపుతూ, ఈ రోజు మార్కెట్ కమిటీ అధ్యక్షులు పులిక్రిష్ణ ఆధ్వర్యంలో రసమయి బాలకిషన్‌పై ప్రకటన చిత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పులిక్రిష్ణ మాట్లాడుతూ, రసమయి బాలకిషన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దారి పనులు మొదలు కాకముందే కమీషన్లు తీసుకున్నది మీరు, ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నది మీరు" అని గట్టిగా చెప్పారు. తమ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గన్నేరువరంలోని ముఖ్య నాయకులను వెంటబెట్టుకొని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కలిసి, గుండ్లపల్లి - పొత్తూరు దారి పనుల గురించి స్పష్టమైన హామీ తీసుకున్నారని, ప్రస్తుతం పనులు మొదలయ్యాయని పులిక్రిష్ణ వివరించారు.కాబట్టి, కవ్వంపల్లి సత్యనారాయణపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని ఈ సందర్భంగా పులిక్రిష్ణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు జెల్ల ప్రభాకర్, పూర్వ మార్కెట్ అధ్యక్షులు పోచయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు మల్లేశం, శ్రావణ్, సందీప్, పులి రమేష్, బండి వేణు, రాజు, శ్రీను, శంకర్, షాదీక్, జహంగీర్, మధు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఆలోచనకు, ఆశయాలకు తూట్లు పొడుస్తున్న బండి సంజయ్

- కుల, మతాలకతీతంగా ప్రతియేటా 22వేల మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం తప్పా..?
- అక్బరుద్దీన్ ఓవైసీ పేద విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్యను గడచిన 70ఏండ్లలో బిజెపి పార్టీ చేసిందా...?
- ఎంఐఎం, ముస్లిం, హిందూ, మస్జిద్, మదర్సా, ఓవైసీ అనే పదాలు లేకుండా బండి సంజయ్ కు నోరు మెదపలేడు
- భావిభారత పౌరులను తీవ్రవాదులతో పోల్చడం సంజయ్‌కు సిగ్గుచేటు
- ఎన్నికలు వచ్చిన ప్రతిసారి హిందువులను ఓటు బ్యాంకుగా మార్చి రాజకీయ లబ్ధి పొందుతున్న సంజయ్
- గడచిన 6ఏండ్లలో సంజయ్ కరీంనగర్ లో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కాషాయ రంగు పోలిన సైకిళ్ళను విద్యార్థులకు పంపిణీ చేయడం రాజకీయం కాదా..?

**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్ టౌన్ జూలై 9(పిసిడబ్ల్యు న్యూస్):** దేశంలో దారిద్ర రేఖకు దిగువనున్న పేద ముస్లింలను (పస్మాంద) చేరదీసి, వారి విద్యాభివృద్ధి కోసం బాటలు వేయాలని, ఓవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిస్తే, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం, ప్రధాని మోదీ పిలుపుకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు ఉందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటనలో బుధవారం వ్యాఖ్యానించారు. దారిద్ర రేఖకు దిగువనున్న తెలంగాణలో కుల, మతాల కతీతంగా, పేద విద్యార్థులందరికీ ప్రతి ఏటా 22,000 మందికి కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తున్న, ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ పేదల కోసం స్థాపించిన విద్యాసంస్థలపై, బండి సంజయ్ అవాకులు చెవాకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. సామాన్యుడికి కార్పొరేట్ విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో అక్బరుద్దీన్ ఓవైసీ పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను, కళాశాలలను స్థాపించి సేవలు చేస్తుంటే అభినందించాల్సింది పోయి, విమర్శించడం సరికాదన్నారు. గడచిన 70ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో బిజెపి, సంఘ్ పరివార్ నుంచి ఏఒక్క నాయకుడైన, అక్బరుద్దీన్ ఓవైసి మాదిరిగా విద్యాసంస్థలను స్థాపించారా అని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఓవైసీ స్థాపించిన వృత్తి, విద్య కోర్సులైన టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ వంటి సంస్థల్లో ఉచితంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ వర్గాలకు సంబంధించిన మహిళలు, పని నేర్చుకొని జీవన ఉపాధి పొందుతున్నారని వివరించారు. హిందూ, ముస్లిం, ఎంఐఎం, మస్జిద్, మదర్సా, ఓవైసీ, లవ్ జిహాద్ అనే పదాలు లేకుండా బండి సంజయ్ మాట్లాడే ప్రెస్ మీట్లో నోరు మెదపరని విమర్శించారు. ఈపదాలే లేకుంటే బిజెపికి పుట్టగతులు ఉండేవి కావని, బండి సంజయ్ ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రి అయ్యేవాడు కాదన్నారు. హిందూ, ముస్లిం, ఎంఐఎం పేరుతో, బూచి చూపిస్తూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారిబిజెపి నాయకులు, బండి సంజయ్ హిందువులను ఓటు బ్యాంకుగా మార్చుకొని, స్వీయ రాజకీయ లబ్ధి పొందుతున్నారు తప్ప, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏ ఒక్కరోజు పరితపించిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి కేవలం కుల, మత రాజకీయాలు తప్ప దేశంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 2019లో బండి సంజయ్ ఎంపీగా గెలిచినప్పటి నుంచి ప్రస్తుతం కేంద్ర మంత్రి వరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఏదైనా ఒక పెద్ద ప్రాజెక్టు తీసుకొచ్చి ఈప్రాంత అభివృద్ధి కోసం, ఇక్కడి యువకుల జీవనోపాధి కోసం చేసిన ఏ ఒక్క పనైనా నిరూపించాలని సవాల్ విసిరారు. విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం సరైందే కానీ ఆ సైకిల్లను కాషాయపు రంగుతో పంపిణీ చేయడం రాజకీయ లబ్ది పొందడం కాదా అని ప్రశ్నించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో దళితులకు సంబంధించిన భూమిని పట్టా చేసుకున్న మాటను బండి సంజయ్ ఎందుకు ప్రస్తావించాడని సవాల్ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నాయకులు చేస్తున్న పనులు నరేంద్ర మోడీ గడచిన పది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తున్న తీరు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు మనం చూస్తూనే ఉన్నామన్నారు ఇలా పేదల కోసం స్థాపించిన విద్యాసంస్థలను టార్గెట్ చేసి మాట్లాడడం ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను తీవ్రవాదులతో పోల్చడం సంజయ్ చౌకబారుతనానికి నిదర్శనం అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ స్థాపించిన 11 స్కూల్లు కళాశాలలో నిత్యం వేలాది మంది విద్యార్థులు చదువుతూ గడచిన 20 సంవత్సరాలలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ తోపాటు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారన్నారు. లక్షలాదిమంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విద్యా ప్రదాత అక్బరుద్దీన్ ఓవైసీ అని కొనియాడారు.



# గుర్తురు బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా మారిన గుంత

- నిలువ నీటితో దుర్గంధం భరించలేకపోతున్నాం
- గుంతని పూడ్చండి ప్రాణాలు కాపాడండి





**తొర్రూరు ప్రతినిధి, జూలై 9(పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబా బాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామ పంచాయతీ లోని మడిపల్లి రహదారి వద్ద భారీ గుంట ఏర్పడి ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మడిపల్లి రోడ్డు నుండి తొర్రూర్ కు గ్రానైట్ లారీలు ఎక్కువగా తిరగడంతో మూలమలుపు కావడంతో భారీ గుంట ఏర్పడిందని పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ వారు వెంటనే స్పందించి ఈ భారీ గుంత లో కంకర సిమెంట్, లేదా మొరం పోసి పుడ్చాలని కోరుతున్నారు. అందులో నీరు నిల్వ ఉండడంతో చుట్టుపక్కల గృహాల వారికి దుర్గంధ భరిత వాతావరణం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. అలాగే బస్టాండ్ ప్రాంతంలో గల నీటి ట్యాంక్ కు కులాయి లేకపోవడంతో వృధాగా నీరు వెళుతుందని ర్యాంకు వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లి కుళాయిని బిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాత్రి సమయంలో అటుగా వెళ్లే వాహనదారులు చీకట్లో గుంతను గమనించక అటుగా వెళితే గాయాల పాలు అవుతారని గ్రామపంచాయతీ వారు స్పందించి గుంతను పూడ్చే ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.

# “క్లీన్ అండ్ గ్రీన్” కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్‌కు విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సన్మానం



**హుజురాబాద్,జూలై 9(పీసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మున్సిపాలిటీలో “క్లీన్ అండ్ గ్రీన్” 100 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఏఈలను తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం వారి కృషికి, నిబద్ధతకు గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో హుజురాబాద్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు తమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నప్పటికీ, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ హుజురాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, స్వచ్ఛ భారత్ లక్ష్యాలను చేరుస్తున్నందుకు కమిషనర్, ఏఈలకు ధన్యవాదాలు తెలిపారు. వారి నిస్వార్థ సేవలు, కార్యదక్షతకు పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, ముఖ్యంగా పరిశుభ్రతకు విశ్రాంత ఉద్యోగులు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేస్తుంది. మున్సిపల్ అధికారుల కృషికి ప్రజల మద్దతు లభిస్తే, హుజురాబాద్ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మారడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అరుణాచలం వెళ్లాల్సిన తీర్థయాత్రల బస్సును రద్దు చేశారు




**తోరూర్ ప్రతినిధి, జూలై 9(పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ నుండి ఈనెల 9వ తేదీ అరుణాచలం వెళ్లే బస్సును రద్దు చేసినట్లు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో పడుతున్న భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు తీర్థయాత్రలకు వెళ్లేందుకు సుముకంగా లేకపోవడంతో బస్సులో కొన్ని సీట్లు మాత్రమే రిజర్వ్ అయ్యాయని అన్నారు. వర్షాకాలం అనంతరం వాతావరణం సహకరించినప్పుడు తిరిగి అరుణాచలం బస్సును సమయానుకూలాన్ని బట్టి తేదీ నిర్ణయిస్తామని పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రయాణికులు ఏ ప్రాంతానికైనా తీర్థయాత్రలకు వెళ్లాలనుకునే వారికి బస్సులను సమకూరుస్తామని తెలిపారు.

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# ‘బ్రిక్స్’ దేశాలపై అగ్రరాజ్యం అక్కసు



కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది. భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటిం చారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ‘బ్రిక్’గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో ‘బ్రిక్స్’గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు. బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

# అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్" ఇస్తా

● ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్... ● మోదీ స్ఫూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీ ● విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ ● నేనూ మీలాగే పేదరికం నుండి వచ్చిన వాడినే ● తిండికి ఎన్నో ఇబ్బందులు పడ్డా ● మా అమ్మానాన్న ఎంతో కష్టపడి మమ్ముల్ని పెంచారు ● కష్టపడి ఈ స్థాయికి వచ్చిన మీరు కూడా మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకోండి ● తల దించుకుని చదవండి... తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లోకి వెళ్ళగలరు ● నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే... ● 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి ● పిల్లలపై నాపై చూపుతున్న అభిమానానికి ఏమిచ్చి రుణం తీర్చుకోను? ● నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తా ● విద్యార్థులందరికీ మోదీ కిట్స్ కూడా అందిస్తా... ● సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌కు ప్రతీక సైకిల్ : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ● కేంద్ర మంత్రిని సత్కరించిన ఎమ్మెల్సీ కొమరయ్య ● మూకుమ్మడిగా బండి సంజయ్ కు ముందస్తుగా "హ్యాపీ బర్త్ డే" శుభాకాంక్షలు చెప్పిన విద్యార్థులు ● కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా 'సైకిళ్ల పంపిణీ' ● బండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం ● నెలరోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సైకిళ్ల పంపిణీని పూర్తి చేయనున్న సంజయ్ ● సైకిళ్లపై రయ్ రయ్ వెళుతూ ఎంజాయ్ చేసిన విద్యార్థులు... ● అంబేద్కర్ స్టేడియం నుండి ప్రతిమా చౌరస్తా వరకు సైకిల్ తొక్కుకుంటూ 'జై బండి సంజయన్న' అంటూ నినదిస్తూ వెళ్లిన విద్యార్థులు










**కరీంనగర్ టౌన్ జూలై 9(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే....ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నలల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నావారి మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు.మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది.ఈరోజు మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా. మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి... బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఓట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా... నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా...**టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య...** బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపీణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. పేదరికం నుండి వచ్చిన మోదీ చాయ్ అమ్ముతూ ప్రధానిగా ఎదిగారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. మాతృభాషలో చదువుకున్నా ఇబ్బంది లేదు. ఇంగ్లీష్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి....**ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీ అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా...**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం...** ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది. **మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్....**ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలనే ఆలోచనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మాతో పంచుకున్నారు. ఒక చిన్న ఆలోచన ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. అది కేంద్ర మంత్రికే చెల్లింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయనే ఉద్దేశంతో వారికి ఆర్ధిక భారం కాకుండా ఉండేలా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇందులో భాగస్వాములం కావడం చాలా ఆనందంగా ఉంది.**అదనపు కలెక్టర్ అశ్వినీ...** సైకిళ్లను అందజేయడం వల్ల పిల్లలకు సమయం ఆదా అవుతుంది. తల్లిదండ్రులకు రవాణా ఖర్చుల భారం తగ్గుతుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికీ కేంద్ర మంత్రికి రుణపడి ఉంటారనీ అన్నారు.

---

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ " దినోత్సవం

**పెద్దపల్లి, జులై 9 బుధవారం (పిసిడబ్ల్యూ న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ " దినోత్సవాన్ని కాల్వ శ్రీరాంపూర్ నగర శాఖ ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 77 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థి జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. కేవలం 5 మందితో మొదలైన జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం! శీలం!! ఏకత!!!... పరిషత్ ప్రత్యేకత,అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే



సమర్పణం... జనంలోని జ్యోతులం.... జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్". అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 77వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం, "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, ఎస్ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ రిషి, ఎబివిపి పూర్వ కార్యకర్త చిలివేరు సంపత్ ప్రసన్న,వేదవ్యాస కరస్పాండెంట్ ఉమ్మా మహేశ్వర్ గారు తదితరులు పాల్గొన్నారు.

---

## బస్సులు ఫుల్లు.. కలెక్షన్ నిళ్లు





### ● భారత్ బంద్‌తో వెలవెల పోయిన తోరూర్ బస్టాండ్

**తోరూర్ ప్రతినిధి, జూలై 9(పీసీడబ్ల్యు న్యూస్):** తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ అంటే హైదరాబాదులోని కోటి సెంటర్ల లా ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. ఎక్స్ప్రెస్ బస్సులలో సీట్లను సాధించాలంటే కుస్తీ పట్లతో ఉండే తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ బుధవారం భారత్ బంద్ పిలుపుమేరకు ప్రయాణికులు లేక బస్సులన్నీ పూర్తి సీట్లు ఖాళీగా వెళ్ళటం ఇదే మొదటిసారి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన దగ్గర నుండి బుధవారం వరకు ఏ రోజు కూడా 60 నుండి 110 వరకు ప్రయాణికులతో రద్దీగా తిరిగే బస్సులు భారత్ బంద్ పిలుపుమేరకు కండక్టర్ టికెట్లు ఇవ్వాలన్న ఎవరూ లేక ప్రశాంతంగా రోడ్లపై తిరిగాయి. సాయంత్రం నాలుగు గంటల నుండి హైదరాబాద్ కు వెళ్లాల్సిన బస్సులలో కొద్దిగా ప్రయాణికులు కనిపించారు. రోజు ప్రయాణికులతో విసుకు చెందిన డ్రైవర్,కండక్టర్లు ఒక్కరోజు విశ్రాంతి అనే విధంగా ప్రశాంతంగా బస్సులను నడిపారు సమ్మె కారణంగా. నేటి నుండి కుస్తీ పాట్లే తిరిగి వారికి మిగిలేది.